## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 సంచిక : 92 సోమవారం, జూలై 1, 2024 RNI NO: APTEL16151 పేజీలు : 8 వెల: రూ.2




## ఇక సెలవు.. ముగిసిన డీఎస్ అంత్యక్రియలు

నిజామాబాద్: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పీసీసీ చీఫ్, కాంగ్రెస్ సీనియర్ నేత మాజీ మంత్రి ధర్మపురి శ్రీనివాస్ అంత్యక్రియలు ప్రభుత్వ లాంఛనాలతో ముగిశాయి. నిజామాబాద్‌లోని ఆయన స్వగృహంలో సందర్శనార్థం పార్థీవ దేహాన్ని ఉంచారు. ప్రముఖులు నాయలు భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. సీఎం రేవంత్ రెడ్డి నిజామాబాద్‌లో డీఎస్ ఇంటికి వెళ్లి భౌతికకాయానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులు సంజయ్ అరవింద్‌లను పరామర్శించారు. రేవంత్‌తో పాటు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కూడా ఉన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో డీఎస్ కీలక భూమిక పోషించారని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. ఆయన ప్రత్యేక చొరవతోనే 2004లో సోనియా తెలంగాణ ఏర్పాటు ఆమోదించారని అన్నారు. కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీతో డీఎస్‌కు మంచి అనుబంధం ఉందని, బడుగు, బలహీన వర్గాల నేతలను ప్రోత్సాహించారని ప్రశంసించారు. డీఎస్ భౌతికకాయం మీద కాంగ్రెస్ జెండా ఉండాలన్నది ఆయన చివరి కోరిక అని రేవంత్‌రెడ్డి తెలిపారు. ఆయన కుటుంబానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. అనంతరం అంతియ యాత్ర మొదలు కాగా, పలువురు కాంగ్రెస్ నేతలు, చిన్న కుమారుడు ధర్మపురి అరవింద్ తండ్రి పాడెను మోశారు. బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి సీనియర్ నేతలు కార్యకర్తలు అభిమానులు అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

# రేపు లేదా 4న మంత్రివర్గ విస్తరణ

### పీసీసీ అధ్యక్షుడి ప్రకటన కూడా ఆరోజే.. ముహూర్తం ఖరారైనట్లు ప్రచారం



హైదరాబాద్, జూన్ 30 : పీసీసీకి కొత్త అధినేత నియామకం, మంత్రివర్గ విస్తరణ జూలై మొదటి వారంలోనే ఉంటుందని కాంగ్రెస్ వర్గాలు భావిస్తున్నాయి. ఈ రెండు అంశాలపై పీసీసీ అధ్యక్షుడు, సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పార్టీ ఇతర ముఖ్యనేతలతో అధిష్ఠానం ఇప్పటికే చర్చించి నిర్ణయానికి వచ్చింది. ఈ నేపథ్యంలో జూలై మొదటి వారంలోనే పీసీసీ కొత్త అధ్యక్షుడితోపాటు మంత్రివర్గ విస్తరణ ఉండవచ్చని పార్టీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. జూలై 2 లేక 4వ తేదీన మంత్రివర్గ విస్తరణ జరిగే అవకాశం ఉన్నదని ఈ వర్గాలు కచ్చితంగా చెప్తున్నాయి. ఈ రెండు రోజుల్లో మంచి ముహూర్తం ఉండటంతో మంత్రివర్గ విస్తరణ, పీసీసీ కొత్త అధ్యక్షుని ప్రకటన ఉండవచ్చని అంటున్నారు. జూలై 2వ తేదీ ఏకాదశి మంచి ముహూర్తమే అయినప్పటికీ ఆ రోజు మంగళవారం కావడంతో దీని కంటే 4వ తేదీన త్రయోదశి, గురువారం ఇంకా బాగుంటుందనే అభిప్రాయం వ్యకమైనట్టు సమాచారం. జూలై 6 నుంచి ఆషాడ మాసం ప్రారంభం కానుండటంతో ఆ లోగానే మంత్రివర్గ విస్తరణ జరగాలని పార్టీ పెద్దలు భావిస్తున్నట్టు తెలిసింది.

## ఏడు నెలలు దాటిపోయింది.. కాంగ్రెస్ సర్కార్‌పై కేటీఆర్ ట్వీట్



హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 7 నెలలు దాటిపోయింది.. ఒక్క కొత్త ఉద్యోగ నోటిఫికేషన్ కూడా ఇవ్వలేదు.. నోటిఫికేషన్ జారీ చేయకుండానే 2 లక్షల ఉద్యోగాలు ఎలా ఇస్తారు? అంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై ఎక్స్(ట్విట్టర్) వేదికగా మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైర్ అయ్యారు. "రాహుల్ గాంధీ గారు. మీరు వ్యక్తిగతంగా నిరుద్యోగులను కలిశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీని పూర్తి చేస్తామని తెలంగాణ యువకులకు హామీ ఇచ్చారు. మీ పార్టీ మీ వాగ్దానాన్ని అనుసరించే తేదీలతో పాటు అన్ని ప్రముఖ వార్తాపత్రికలలో ఉద్యోగ క్యాలెండర్ కూడా ప్రచురించింది. ఇప్పటికి 7 నెలలు దాటిపోయింది. కానీ ఇప్పటి వరకు ఒక్క కొత్త ఉద్యోగ నోటిఫికేషన్ కూడా జారీ చేయలేదు." అంటూ మండిపడ్డారు. "ఎలాంటి నోటిఫికేషన్‌లు జారీ చేయకుండానే 2 లక్షల రిక్రూట్‌మెంట్ ప్రక్రియను మీ ప్రభుత్వం ఎలా అందిస్తుంది?. తెలంగాణ ప్రభుత్వంలో బాధ్యులు ఎవరూ పట్టించుకోనందున దయచేసి స్పందించండి." అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.



## సమగ్ర నివేదిక సమర్పించండి

### జెన్‌కో అధికారులతో సమీక్షలో డిప్యూటీ సీఎం భట్టి ఆదేశం

హైదరాబాద్: భద్రాద్రి విద్యుత్ కేంద్రంలో అగ్నిప్రమాదంపై సమగ్ర నివేదిక సమర్పించాలని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశించారు. సాధ్యమైనంత త్వరగా ప్రమాదానికి లోనైన యూనిట్-1ను పునరుద్ధరించి విద్యుదుత్పత్తిని పునఃప్రారంభించాలని స్పష్టం చేశారు. మధిరలో జెన్‌కో అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. అగ్నిప్రమాదాన్ని తనిఖీ చేయడానికి సోమవారం భోపాల్ నుంచి బీహెచ్‌ఈఎల్ నిపుణుల బృందం వస్తున్నట్లు అధికారులు ఆయనకు తెలిపారు. ఆ తర్వాతే నష్టంపై పూర్తి అంచనాకు రాగలుగుతామన్నారు.

**జాగ్రత్తలన్నీ తీసుకున్నా పిడుగు పడిందన్న అధికారులు**

మణుగూరు టౌన్: భద్రాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రంలో శనివారం రాత్రి పిడుగు పడటంతో జరిగిన అగ్ని ప్రమాదంతో రూ.20 కోట్ల నుంచి రూ.25 కోట్ల మేర నష్టం వాటిల్లినట్లు తెలంగాణ జెన్‌కో అధికారులు అంచనాకు వచ్చారు. జెన్‌కో థర్మల్ విభాగం డైరెక్టర్ బి.లక్ష్మయ్య, సీఈ బి.రత్నాకర్... బీటీపీఎస్ సీఈ బిచ్చన్నతో కలిసి ఆదివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా లక్ష్మయ్య మాట్లాడుతూ పిడుగు పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకున్నా పిడుగుపడినట్లు సమీపంలోని సీసీటీవీ కెమెరాల్లో రికార్డ్ అయినట్లు గుర్తించామని తెలిపారు. ఇందుకుగల కారణాలపై విచారణ చేపడుతున్నామన్నారు. మరోవైపు 270 మెగావాట్ల ఒకటో యూనిట్‌లోని జనరేటర్ ట్రాన్స్‌ఫార్మర్, ఇతర పరికరాలు దగ్ధమవగా పునరుద్ధరించడానికి 45 నుంచి 60 రోజులు పట్టే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ట్రాన్స్‌ఫార్మర్‌ను విడదీసే పనిలో నిమగ్నమయ్యారు.

# పింఛన్ల పండగ నేడే అవ్వాతాతల చేతికి 7 వేలు

### ఏ రాష్ట్రంలోనూ లేనివిధంగా నెలకు 4 వేల పెన్షన్.. గత 3 నెలల 3 వేలు కలిపి ఒకేసారి 7 వేలు

### రాష్ట్రవ్యాప్తంగా సచివాలయ ఉద్యోగుల పంపిణీ.. ప్రభుత్వంలో సరికొత్త అధ్యాయం

రాష్ట్రవ్యాప్తంగా సోమవారం లబ్ధిదారులకు పెంచిన పెన్షన్లు పంపిణీ చేయనున్నారు. గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం పెనుమాక గ్రామంలో ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లు అందించనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా సచివాలయ ఉద్యోగులు లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి పెన్షన్లు పంపిణీ చేయనున్నారు. మొత్తం 1,20,097 మంది గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులతో పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. మొదటిరోజే చాలావరకు పెన్షన్లు పంపిణీ చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, చేనేత, కల్లుగీత కార్మికులు, మత్స్యకారులు, కళాకారులు, డప్పు కళాకారులు, ట్రాన్స్‌జెండర్లు వంటి వారికి ఇకపై ప్రతినెలా రూ.4 వేలు పెన్షన్ ఇవ్వనున్నారు. దివ్యాంగులకు రూ.3 వేల నుంచి ఒకేసారి రూ.6 వేలకు పెంచారు. తీవ్ర అనారోగ్యంతో ఉండే వారికి రూ.5 వేల నుంచి రూ.15 వేలకు పెంచారు. ఈ విభాగంలో పెన్షన్ పొందే వారు 24,318 మంది ఉన్నారు. పింఛన్ల పెంపువల్ల ప్రభుత్వంపై నెలకు రూ.819 కోట్లు అదనపు భారం పడనుంది. ఒక్క రోజులో రూ.4408 కోట్లు పంపిణీ చేయనున్నారు. గడచిన మూడు నెలలకు కలిపి పెంచిన మొత్తం ఇవ్వడం వల్ల రాష్ట్ర ప్రభుత్వంపై రూ.1,650 కోట్లు అదనపు భారం పడనుంది. గత ప్రభుత్వంలో పింఛన్ల పంపిణీకి నెలకు రూ.1,939 కోట్లు ఖర్చయ్యేది. చంద్రబాబు ప్రభుత్వం ప్రతి ఏటా పింఛన్ల కోసం రూ.34 వేల కోట్లు ఖర్చు చేయనుంది.



# అంబటి... ఇది నీ సబ్జెక్ట్ కాదు: మంత్రి అచ్చెన్నాయుడు

పోలవరం ప్రాజెక్టు గురించి చంద్రబాబుకు కూడా అర్థం కాలేదన్నమాట అంటూ వైసీపీ నేత, మాజీ నీటిపారుదల శాఖ మంత్రి అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలపై మంత్రి అచ్చెన్నాయుడు తీవ్రస్థాయిలో స్పందించారు. అంబటి... నీకూ చంద్రబాబు గారికి పోలికా? అంటూ మండిపడ్డారు. "అసలు నీకు టీఎంసీ అంటే ఏంటో తెలుసా? కాఫర్ డ్యామ్ ఎందుకు కడతారో తెలుసా? కాఫర్ డ్యామ్ ఉపయోగం తెలుసా? నిర్మాణ పనులు పూర్తయ్యేవరకు నదీ ప్రవాహాన్ని మళ్లించడానికే కాఫర్ డ్యామ్ కడతారు. నదీ ప్రవాహం మళ్లింపునకు కాఫర్ డ్యామ్ ఒక్కటే పరిష్కారం కాదని, కాఫర్ డ్యామ్ లేకుండా పోలవరం కడతామని కేంద్రం చెప్పిన విషయాన్నే చంద్రబాబు గారు చెప్పారు" అంటూ అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. "అయినా ఇది నీ సబ్జెక్ట్ కాదు... నీకు తెలిసిన విద్యలు వేరే ఉన్నాయి.. అన్నింట్లో దూరి అభాసుపాలవ్వకు... మళ్లీ సంజన దగ్గరకు వెళ్లి తలంటు పోసుకోవాలి!" అంటూ సెటైర్లు వేశారు.




## పోలవరం గురించి బాబు గారికి కూడా అర్థం కాలేదన్నమాట!: అంబటి రాంబాబు సెటైర్

పోలవరం ప్రాజెక్టుపై ఏపీ ప్రభుత్వం ఇటీవల శ్వేతపత్రం విడుదల చేసినప్పటి నుంచి, మాజీ జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు ఎదురుదాడి చేస్తున్నారు. తాజాగా సోషల్ మీడియాలో అంబటి ఓ పోస్టు పెట్టారు. కాఫర్ డ్యామ్ లు లేకుండానే ప్రాజెక్ట్ పూర్తి చేయాలన్న బాబు గారికి ప్రాజెక్టు ఇంకా అర్థం కాలేదన్న మాట? అంటూ వ్యంగ్యం ప్రదర్శించారు. అందుకే చెప్పాను... పోలవరం క్లిష్టమైన ప్రాజెక్టు అని... అర్థం కావడం కష్టం అని! అంటూ అంబటి ట్వీట్ చేశారు. తన ట్వీట్ కు చంద్రబాబు పవర్ పాయింట్ ప్రజంటేషన్ వీడియో క్లిప్పింగ్ ను కూడా అంబటి జతచేశారు.







ఒకప్పుడు కాలర్ అనేది అమెరికన్ డాలర్ కంటే విలువైంది. దానిపై సర్వహక్కులూ మగవాడికే ఉండేవి. కాలర్ ఎగరేస్తూ జెండా ఎగరేసినంత గొప్పగా ఫీల్ అయ్యేవాడు. ఇప్పుడు మహిళల ఫ్యాషన్‌లోనూ కాలర్ ఓ భాగమై కూర్చుంది. డ్రెస్ డిజైనర్లు మెలితిరిగిన కాలర్లతో మ్యాజిక్ చేస్తున్నారు. జువెలరీలోనూ భాగం చేస్తున్నారు. ఊలుతోనో, పూసలతోనో హ్యాండ్‌మేడ్ కాలర్ నెక్లెస్ తయారు చేస్తున్నారు. రంగుల హంగులో అవి నవరత్న హారాలతో పోటీపడతాయి. ధర చౌక. ప్రతి సందర్భానికి ఓ హారం కొనుక్కోవచ్చు. మహా తేలిక. ఎంతసేపు ధరించినా చికాకుగా ఉండదు. జపనీస్ పూసలతోనూ అందుబాటులోకి వస్తున్నాయి. కొంత యాంటిక్ లుక్ కూడా తోడవుతున్నది.

# కాలర్ ఎగరేద్దాం



# అసలు తేయాకు ఎలా పుట్టింది?

తేనీరులో రకరకాల వెరైటీలు ఉన్నట్టే.. తేయాకు పుట్టుక వెనుక కూడా టీ పరిమళమంత గొప్ప కథలు పుట్టెడు ఉన్నాయి. బుద్ధుడి కనురెప్పల వెంట్రుకల నుంచి టీ మొక్క ఆవిర్భవించిందని కొందరి వాదన. వీటికి భిన్నంగా మరో కథ చైనా జానపదుల్లో వినిపిస్తుంది. 'దయ' దేవత కరుణతో తేయాకు మొక్కలు పుట్టాయని వాళ్లు బలంగా చెబుతారు. ఈ కథ చైనాలో బోధిసత్వుడి మూలాలను తెలియజేస్తుంది. ఈ గాథకు ఆయన్ను ప్రత్యక్షసాక్షిగా విశ్వసిస్తారు. చైనాలో ఒకానొక ప్రాంతంలో బోధిసత్వుడి కంచు విగ్రహం ప్రతిష్ఠించి ఉన్న పురాతన ఆలయం ఉండేదట. ఓ నిరుపేద రైతు రోజూ వచ్చి ఆ గుడిని శుభ్రం చేస్తుండేవాడు. అయితే ఒకరోజు ఆకస్మికంగా బోధిసత్వుడి విగ్రహం కదిలిందట. దాన్ని చూడగానే రైతు మోకరిల్లి కండ్లు మూసుకోగా.. దయా దేవి లోగొంతుకతో 'ఈ గుడి వెలుపల నీ భవిష్యత్తుకు తాళం చెవి ఉంది. దాన్ని జాగ్రత్తగా కాపాడుకో' అని చెప్పిందట. దిగ్భ్రాంతి నుంచి తేరుకున్న రైతు గుడి బయట వెతకగా ఓ ఎండిపోయిన పొద కనిపించిందట. దానికి పాదుతీసి, రోజూ నీళ్లు పోస్తూ జాగ్రత్తగా సంరక్షించాడు ఆ రైతు. కొన్నాళ్లకు ఆ పొద చివుళ్లు వేసింది. పచ్చగా కళకళలాడింది. ఆ ఆకులు సేకరించి పానీయంగా తాగితే ఎక్కడ లేని ఉత్సాహం వచ్చిందట. ఆ చెట్టు నుంచే చైనాలో తేయాకు మొక్కలు అంతటా విస్తరించాయని కొందరి నమ్మకం. అలా బోధిసత్వుడి ఆలయ ఆవరణలో తేయాకు ఉనికిలోకి వచ్చింది. ఆ దయ గల దేవత సెలవిచ్చినట్టు కొన్ని పరిస్థితుల్లో ఏమీ పాలుపోకుండా బుర్ర బద్దలవుతున్న వేళ.. చిక్కటి టీ తాగితే చాలు! తేనీటి తాళం చెవి ఆలోచనల గవాక్షం తెరిచి.. మస్తిష్కాన్ని తట్టిలేపుతుంది.

# త్రీడీ రింగ్స్







కళ్ల ముందు త్రీడీ ప్రపంచం కనిపించడం, వర్చువల్‌గా త్రీడీ లోకాన్ని చూడటం, వస్తువుల్ని త్రీడీ ప్రింటింగ్‌లో సృష్టించడమే కాదు%ా% ఇప్పుడు ఉంగరాలూ త్రీడీ తరహాలో రూపుదిద్దుకుంటున్నాయి. అంగుళీకాల్లో అమరే ఏనుగులూ, చిలుకలూ, నెమళ్లను ఏకంగా త్రీడీ బొమ్మలా పైకి వచ్చేలా తీర్చిదిద్దుతున్నారు డిజైనర్లు.'త్రీడీ ఫింగర్ రింగ్స్' ఇప్పుడు ఉంగరానికి కొత్త సింగారం! రోజు వారీ ఆభరణాల్లో అగ్రస్థానం అంగుళీకానిదే. పెద్దగా నగలని ఇష్టపడని వాళ్లు కూడా ఉంగరాన్ని గారం చేస్తారు. నాజూగ్గానైనా సరే ఆ నగను అభిమానంగా ధరిస్తారు. ఇక, ఇప్పుడు స్టేట్‌మెంట్ రింగ్‌ల కాలం నడుస్తున్నది. ప్రత్యేకసందర్భాల కోసం, విభిన్నమైన దుస్తుల మీదకి ధరించే ఉంగరాలు పెద్ద సైజులో, రంగులూ, రాళ్లతో చూడగానే ఆకట్టుకునేలా కనిపిస్తాయి. పట్టు చీరల మీదికైనా, వన్‌పీస్‌ల పైకైనా స్టేట్‌మెంట్ రింగ్ డిఫరెంట్ లుక్ ఇస్తుంది. అందుకే ఇవి అన్ని వయసుల వాళ్లనూ కట్టిపడేస్తున్నాయి. వాటిలో విభిన్నంగా, ఇప్పుడు త్రీడీ ఫింగర్ రింగ్స్ అబ్బుర పరుస్తున్నాయి.

# సిపిఐ ఎం ఎల్ న్యూడెమోక్రసీ చంద్రన్న పార్టీకి రాజీనామా చేస్తున్నాను.

## మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి పుల్లన్న



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జూన్ 30 సిపిఐ ఎం ఎల్ న్యూడెమోక్రసీ చంద్రన్న పార్టీలో మహబూబాబాద్ జిల్లా కార్యదర్శిగా బాధ్యతలు చూస్తున్న నేను ఆ పార్టీ జిల్లా కార్యదర్శి బాధ్యతలతో పాటు ఆ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నాను. కామ్రేడ్స్ చంద్రన్న,అశోక్ పార్టీని నడుపుతున్న తీరునుగమనించిన నేను వారు ఎంతమాత్రం పార్టీని, ఉద్యమాన్ని ముందుకు తీసుకువెళ్లలేరని నిర్ధారణకు వచ్చి ఆ పార్టీకి రాజీనామా చేయాలని నిర్ణయించుకున్నాను. వారు అనుసరిస్తున్న పద్ధతి విప్లవోద్యమానికి నష్టం అని కూడా భావిస్తున్నాను.కామ్రేడ్ చంద్రన్న విప్లవ ప్లయోజనాలను గుర్తించకుండా వ్యక్తిగత అజెండాతో ఉన్నాడు.ఈ దోరణి విప్లవోద్యమానికి నష్టం చేకూర్చుతుందని భావిస్తున్నాను. నేను యధావిధిగా కామ్రేడ్ సాధినేని వెంకటేశ్వరరావు నాయకత్వంలోని న్యూడెమోక్రసీ నిర్మాణంలో ఉండి పనిచేయాలని నిర్ణయించుకున్నాను. విప్లవ శ్రేణులు ప్రజలు ఈ విషయాలనుఅర్థం చేసుకోవాలని కోరుతున్నాను.విప్లవాభినందనాల కా,, లిపుల్లన్నసిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీమహబూబాబాద్ జిల్లా సెంటర్



# ఎమ్మెల్యేను సన్మానించిన టియుడబ్ల్యూజే( ఐజేయు) సంఘం విలేకరులు

జనసముద్రం జూన్: డిండి:-నల్లగొండ జిల్లా డిండి మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన దేవరకొండ నియోజకవర్గ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ ను టియుడబ్ల్యూ జే (ఐ జే యు)యూనియన్ డిండి మండల విలేకరుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించడం జరిగింది.ఎమ్మెల్యే తో పాటుగా ఎంపీపీ మాధవరం సునీత,జడ్పిటిసి మాధవరం దేవేందర్ రావు,తహసిల్దార్ తిరుపతయ్య లను విలేకరులు సన్మానించారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు అవుట మల్లేష్,చిర్ర వెంకట్ రెడ్డి,మహమ్మద్ ఖయ్యూమ్,కాసుల ఐలేష్ చారి, దుబ్బ శ్రీనివాస్ రెడ్డి,కాంపల్లి హుస్సేన్,బుషిపాక చంద్రయ్య, ముడి శ్రీను,తదితరులు పాల్గొన్నారు.



# కిష్టమ్మ పార్థివ దేహానికి నివాళులు అర్పించిన రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి

వెల్దండ,జులై,01(జనసముద్రం న్యూస్)వెల్దండ గ్రామంలో స్లైలబ్ మాతృమూర్తి కిష్టమ్మ అనారోగ్యంతో బాధపడుతూ చనిపోయారు,ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి వారి పార్థివ దేహనికి నివాళులు అర్పించి,కుటుంబ సభ్యులకు పరామర్శించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పుట్ట రాంరెడ్డి,మాజీ ఎంపీటీసీ జ్యోతి నిరంజన్,మాజీ ఉప సర్పంచ్ నిరంజన్,చంద్రమోహన్ రెడ్డి, ఆనంద్, మధుసూదన్ రెడ్డి, నాగేష్, ప్రవీణ్, ఏకుల శ్రీను, బర్కం గణేష్ తదితరులు ఉన్నారు.



# పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

## - బత్తిని ప్రశాంత్ బీజేపీ చొప్పదండి పట్టణ అధ్యక్షులు

చొప్పదండి(జనసముద్రం న్యూస్):డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ పురస్కరించుకొని చొప్పదండి పట్టణ కేంద్రంలో 156 బూత్ పరిధిలో బూత్ అధ్యక్షులు చల్ల అనూష్ ఆధ్వర్యంలో మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన పట్టణ అధ్యక్షులు బత్తిని ప్రశాంత్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని కాపాడడం కోసం బాధ్యతగా తీసుకొని మొక్కలు నాటాలని సూచించారు. మన పూర్వీకులు ఇంటి వద్ద, వ్యవసాయ క్షేత్రాల వద్ద చెట్లు నాటే వారని, కానీ ఇప్పుడున్న తరం వాళ్లు చెట్లు నాటకపోగా ఉన్న చెట్టును నరికి వేయడం కారాణంగానే వాతావరణంలో అనేక రకాల మార్పులు సంభవించి విపత్కర పరిస్థితులు ఏర్పడుతున్నాయని అన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా చెట్లు నాటి వాటిని సంరక్షించాలని అప్పుడే మంచి వాతావరణం (కాలుష్యం లేనటువంటి) ఏర్ప డానికి దోహదపడుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు చిల్ల శ్రావణ్ జీట్టా కుమార్ జాగిరీ రాజేందర్ ఆకాశ్ నిఖిల్ రవి మనోహర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ స్టేడియంలో వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకి వినతి పత్రం

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జూన్ 30స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో ప్రతిరోజు వచ్చే వాకర్సు, సీనియర్ సిటిజన్స్, పోటీ పరీక్షలకు పోలీసు ఉద్యోగ నియామకం వచ్చే విద్యార్థులకు సౌకర్యంగా ఉండే విధంగా ఎన్టీఆర్ స్టేడియంలో వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలని, అదేవిధంగా ఇటీవల జరిగిన ఎన్నికల సభలకు జనం వచ్చుటకు అనుకూలంగా ఉండే విధంగా కూల్చిన స్టేడియం యొక్క ప్రహరీ గోడ కూల్చివేతలను తిరిగి నిర్మించాలని, అదేవిధంగా స్టేడియంలో నిలిచే నీరును బయటికి పంపే విధంగా డ్రైనేజీ సౌకర్యం ఏర్పాటు చేయాలని, ఒక వాచ్మెన్ నియమించాలని, మంచినీటి సౌకర్యం స్టేడియంలో కల్పించాలని వివిధ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని కాలోజీ వాకర్స్ అసోసియేషన్ తరపున ఎమ్మెల్యే కి అందజేయడం జరిగింది. ప్రతి విషయంపై చర్చించిన ఎమ్మెల్యే వెంటనే స్పందించి పనులన్నింటినీ త్వరలో పూర్తిచేస్తానని హామీ ఇవ్వడం జరిగింది .అందుకు సంబంధించిన అధికారులతో మాట్లాడి విషయాన్ని వారికి తెలియజేయడం జరిగింది. ముఖ్యంగా జిల్లాలో ఉన్న ఒకే ఒక్క స్టేడియాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలని అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు డాక్టర్ డోలి సత్యనారాయణ ఎమ్మెల్యే ని కోరడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో అసోసియేషన్ ముఖ్య సలహాదారులు మైస శ్రీనివాస్ , అధ్యక్షులు



వెంకటరెడ్డి, కోశాధికారి పట్టాభి లక్ష్మయ్య, సమన్వయకర్త సోమవిష్ణు వర్ధన్, ప్రతినిధి వర్గం నుండి గోనె శ్యామ్ రావు పాల్గొని ఎమ్మెల్యే కి మెమోరాండం అందజేసి వారికి స్టేడియం యొక్క ఇబ్బందులను తెలియజేయడం జరిగింది



# జమ్మికుంట విద్యోదయ విద్య సంస్థల యాజమాన్యం మరియు జమ్మికుంట విద్యాధికారి తప్పుడు ప్రచారాలు మానుకోవాలి గట్టు సాయిరాం (సామాజిక కార్యకర్త)

జన సముద్రం న్యూస్ జమ్మికుంట జూన్ 30జమ్మికుంట పట్టణంలోని విద్యోదయ పాఠశాలల యాజమాన్యం మరియు జమ్మికుంట విద్యాధికారి నాపైన చేస్తున్న తప్పుడు ఆరోపణలను వెంటనే మానుకోవాలని సామాజిక కార్యకర్త గట్టు సాయిరాం హెచ్చరించారు .విద్యోదయ పాఠశాలల యాజమాన్యం మరియు జమ్మికుంట విద్యాధికారి చేసిన తప్పుడు ఆరోపణలకు దమ్మuంటే ఆధారాలతో జమ్మికుంట గాంధీ చౌరస్తా వద్దకు వచ్చి నిరూపించాలి లేనట్లయితే నువ్వు నీ పాఠశాలలో ఎలాంటి అక్రమ దందాలు నడిపిస్తున్నావో మీరు చేస్తున్న అక్రమాలను పూర్తి ఆధారాలతో నేను నిరూపిస్తా విద్యోదయ పాఠశాలలకు సీబీఎస్ఈ పర్మిషన్ లేదు అని జమ్మికుంట విద్యాధికారి గారికి చెప్పిన కూడా విద్యోదయ పాఠశాలలకు కొమ్ము కాస్తూ తన బాధ్యత యూతమైన ఉద్యోగాన్ని పక్కన పెట్టి మరొక్క ఉద్యోగం లో బిజీగా ఉంటూ పేద ప్రజల వద్ద నుండి పెద్ద మొత్తంలో అక్రమంగా ఫీజులు వసూలు చేస్తూన్నా పట్టించుకోకుండ నాకు ఏమి సంబంధం లేదని నిమ్మకు నిరేతనట్లుగా వ్యవ హరిస్తూ ఉంటున్నారు ఈ విషయం పైన త్వరలో కలెక్టర్ గారికి ఫిర్యాదు చేస్తానని హె చ్చరి స్తున్నాను వెంటనే ఉన్నత అధికారులు ఈ పాఠశాలపై మరియు చట్టపరమైన చర్యలు తీసుకుని ఆ యొక్క పాఠశాలలను సీజ్ చెయ్యాలని డిమాండ్ చేస్తున్నాము.



# వర్షాల కోసం ఎదురుచూస్తున్న అన్నదాతలు

మెదక్ జిల్లా, చిన్నశంకటంపేట, జనసముద్రం న్యూస్ 30:వర్షాలు లేక అన్నదాతలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వానాకాలం ప్రారంభమైంది కానీ, నేటి వరకు వర్షం కురియలేదు. వారం రోజుల క్రితం కురిసిన చిన్నపాటి వర్షానికి అన్నదాతలు దుక్కి దున్ని పెట్టుకున్నారు. నారు పోసి నెల రోజులైతున్న ఒక్క వర్షం కూడా కొరియక పోవడంతో నారు మొత్తం వృధా అవుతుందని ఆందోళన చెందుతున్నారు. బోరు బావుల నీరు పై ఆధారపడి పొలాలకు నీరు పెడుతున్నారు. కానీ బోరుబావులు అడుగంటి పోవడంతో నీరు కూడా రావడంలేదు. వారంలో రెండుసార్లు విద్యుత్ మోటార్లు చెడిపోతున్నాయని రైతులు తెలిపారు. చేసేది లేక కొత్త బోరునూ వేయించినప్పటికీ నీరు పడటం లేదనీ రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరో వారం రోజుల్లో పరిస్థితి ఇలానే ఉంటే అన్నదాతలు తీవ్రంగా నష్టపోతారూ.



# పదవి విరమణ పొందిన ఎస్.ఐ ఎం.కే బైగ్ ని ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికిన మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్, ఐపీఎస్.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జూన్ 30 పదవీకాలం ముగిసిన 38 సంవత్సరాలు సుదీర్ఘ కాలం పోలీసు శాఖకు సేవలందించి ఈరోజు పదవి విరమణ పొందిన ఎస్.ఐ ఎం.కే బేగ్ ( స్టేషన్ ఘన్పూర్ ఏఎస్ఐ నుండి ఎస్సై గా ప్రమోషన్ పొంది మహబూబాబాద్ జిల్లా కు వచ్చినారు ) జిల్లా ఎస్పీ క్యాంపు కార్యాలయం నందు పదవి విరమణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతీ ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ అనివార్యమన్నారు. ఎన్నో సవాళ్లతో కూడుకుని వున్న పోలీస్ ఉద్యోగం సంపూర్ణంగా చేసి పదవి విరమణ పొందడమే గొప్ప విజయం అన్నారు.ఇంతకాలం సేవలందించగలిగారంటే కుటుంబ సభ్యుల సహకారం కూడా ఎంతో ఉందన్నారు. పదవి విరమణ పొందుతున్న ప్రతి ఉద్యోగి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. ఎస్పీ చేతుల మీదుగా పూలమాలవేసి సత్కరించారు. వారికి జ్ఞాపికలు అందచేసి శుభాకాంక్షలు తెలిపారు.



# . పి డి ఎస్ యు తెలంగాణ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ సమావేశాన్ని విజయవంతం చేయండి.

## -పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు మాదాపూర్ నాగరాజు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జూన్ 30 మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని పిడిఎస్యు జిల్లా కార్యాలయంలో జనరల్ కౌన్సిల్ కరపత్రాలను ఆవిష్కరించారు ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు నాగరాజు మాట్లాడుతూ జూలై 6 7 తేదీలలో సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో కార్యాలయంలో పిడిఎస్యు రాష్ట్ర జనరల్ కౌన్సిల్ సమావేశాలు నిర్వహిస్తున్నామని ఈ సమావేశాలలో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ జనరల్ కౌన్సిల్ సమావేశాలు పిడిఎస్యు నిర్మాణం విద్యా వ్యవస్థల వస్తున్న సమూల మార్పులపై చర్చించి భవిష్యత్తు కార్యక్రమాల రూపొందించడానికి ఈ సమావేశాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు అలాగే దేశంలో మూడవసారి అధికారం చేపట్టిన నరేంద్ర మోడీ ఫాసిస్టు పాలనకు వ్యతిరేకంగా పాఠ్యాంశాలలో మతచాంద్ర భావజాలాన్ని వ్యతిరేకిస్తూ ఈ కౌన్సిల్లో విద్యార్థి లోకానికి అవగాహన కల్పించి ఉద్యమాన్ని ఉధృతం చేయడానికి ఈ సమావేశాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బోనగిరి మధు జిల్లా నాయకులు విజయ్ మునగాల మహేష్ నూకల మహేష్ తదితరులు పాల్గొన్నారు. విప్లవ అభివందనాలతో...గుగులోతు విజయ్ పిడిఎస్యు టౌన్ అధ్యక్షులు



# దేవరకొండ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నందులాల్ పదవి విరమణ ఘనంగా సత్కరించిన ఎమ్మెల్యే బాలు నాయక్

జన సముద్రం ప్రతినిధి దేవరకొండ జూన్ : 30 పోలీస్ శాఖలో వివిధ హెూదాలలో పని చేసి ఎస్ ఐ గా విధులు నిర్వహించి,పదవి విరమణ పొందుతున్న సంధర్భంగా నేడు దేవరకొండ పట్టణంలోని పెట్రోల్ బంక్ ఎదురుగా ఉన్న అంబేద్కర్ భవనంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో పాల్గొని, ఎస్ ఐ నందులాల్ ని శాలువా కప్పి,పూల మాలతో సత్కరించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఈ కార్యక్రమంలో దేవరకొండ టౌన్ సి ఐ నర్సింహులు,నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, నాయిని మాధవ రెడ్డి, రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కొర్ర రాంసింగ్ నాయక్,మాజీ సర్పంచ్ పాప నాయక్,మాజీ సర్పంచ్ లక్పతి, శుభాష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# అమ్మాపురం లో వర్షం మురుగు నీటితో రోడ్లు జలమయం

జన సముద్రం న్యూస్ జూన్ - 30తొర్రూర్ మండలంలోని అమ్మాపురం గ్రామంలో ఒకటో వార్డులో నివసిస్తున్న ప్రజలు వర్షపు మురుకు నీటితో ఇబ్బందిగా మారింది దీనితో పాటుకాలువలో నీటి తో పాటు, వర్షపు నీరు కలిసిపోయి రోడ్డు పైకి వస్తుంది. దీంతో కొద్దిపాటి చెర్వుల్లా తలిపిస్తున్నాయి. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో విధులు వర్షం నీటితో జలమయం అయ్యాయి. దీంతో వాహనదారులు పాదచారులకు ప్రజలకు తీవ్ర ఇబ్బందిగా మారింది. వర్షం నీరు నిలవడం వలన దోమలు రావడం వలన ప్రజలకు మలేరియా జంగు జరాలు రావడం జరుగుతాయి. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. డ్రైనేజీలు లేకపోవడంతో ఇలా రోడ్ల మునిగిపోయాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రధాన రహదారి మురుగు వర్షపు నీటితో జలమయమైంది కనీసం నడిచేందుకు కూడా వీలు లేకుండా పోయింది స్థానికులు వాపోతున్నారు. గత ప్రభుత్వం ఇష్టానుసారంగా సైడ్ కాలువలు నిర్వహించకుండానే రోడ్డు వేయడం వలన ఈ పరిస్థితి ఏర్పడిందని గ్రామస్తులు చెపుతున్నారు. ఉన్నతాధికారులు పట్టించుకోని డ్రైనేజ్ సిస్టం ఏర్పాటు చేసి మురుగు నీటి సమస్య లేకుండా చేయాలని కోరుచున్నారు...

## పూర్తైన అభివృద్ధి పనులను వెంటనే ప్రారంభించాలి

## మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్



జనసముద్రం న్యూస్,హుస్నాబాద్ 30:

హుస్నాబాద్ నియోజకవర్గంలోని ఆయా మండలాల్లో ఎంపిటిసి, జడ్పీటీసీ సభ్యుల పదవీ కాలం జులై 4 తో ముగుస్తున్నందున ఇప్పటివరకు పూర్తయిన పనులను ప్రారంభించాలని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ గారు కోరారు.ఆదివారం అయన మీడియాతో మాట్లాడుతూ.బీ ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో వివిధ అభివృద్ధి పనులు మంజూరయ్యాయని, అవి పూర్తయ్యాయని తెలిపారు. అట్టి పూర్తయిన పనులను హుస్నాబాద్ శాసనసభ్యులు, రాష్ట్ర రవాణా మరియు బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గారు వెంటనే ప్రారంభించి ప్రజా ప్రయోజనార్థం ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు సతీష్ కుమార్ డిమాండ్ చేశారు.



## తెలంగాణ మాజీ మంత్రివర్యులు హరీష్ రావు ని మర్యాదపూర్వకంగా కలిసిన - ఉప్పల వెంకటేష్

వెల్దండ,జులై,01(జనసముద్రం న్యూస్)

హైదరాబాదులోని బిఆర్ఎస్ పార్టీ నాయకుడు,తెలంగాణ మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు నివాసంలోని ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్,మర్యాదపూర్వకంగా కలిసారు,ఈ సందర్భంగా కల్వకుర్తి నియోజకవర్గానికి సంబంధించిన పలు తాజా రాజకీయ అంశాలను గురించి హరీష్ రావు, వెంకటేష్ తో చర్చించారు,ఈ కార్యక్రమంలో తలకొండపల్లి ఎంపీపీ శ్రీశైలం గౌడ్, కొమ్ము శ్రీనివాస్ యాదవ్, నరేష్ గౌడ్, ప్రశాంత్, కోటేష్, బుచ్చిబాబు,మొదలగు వారు పాల్గొన్నారు



## వనభోజనాలకు తరలిన గంగపుత్రులు.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ జూన్ 30ప్రతి ఏటా వర్షాలు సకాలంలో కురవాలని చెరువులు కుంటలు నిండి పాడి పంటలు ఉండాలని కోరుతూ తెలుగు నెలల ప్రకారం ఆరుద్ర కార్తె ప్రారంభం కాగానే గంగపుత్ర కులదేవమైన గంగమ్మ తల్లిని వేడుకుంటూ వన భోజనాలకు గంగపుత్రులు తరలి వెళ్తారు సందర్భంగా గంగపుత్ర కుటుంబ పెద్దలు గంగమ్మ తల్లిని కొలిచి సారా చీరలతో అమ్మవారిని పూజలు చేసి మొక్కులు మొక్కి వేడుకుంటారు కార్యక్రమంలో గంగపుత్ర సంఘం జిల్లా అధ్యక్షులు మైస నాగయ్య పట్టణ గంగపుత్ర సంఘ అధ్యక్షులు దేశబోయిన వెంకటస్వామి కందరబోయిన ఉపేందర్, దేశ బోయిన అనిల్ కుమార్, చుక్కల నరేష్, దేశబోయిన రవి, గోపు చంద్రశేఖర్, పిల్లి రాధాకృష్ణ, చుక్కల కనకయ్య, డొలి కృష్ణ, బయ్యా విక్రమ్, చుక్కల పరమేశ్వర్, చుక్కల నాగయ్య, కాపరబోయిన మధు, తదితరులు పాల్గొన్నారు



## వెల్దుర్తి మండల కేంద్రంలో పింఛన్ల పంపిణీ ప్రారంభించనున్న ఎమ్మెల్యే జూలకంటి

జనసముద్రంన్యూస్, జూన్ 30, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, వెల్దుర్తి మండలం.మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మారెడ్డి స్వగ్రామమైన వెల్దుర్తిలో 1.7.24 అనగా సోమవారం ఉదయం 6 గంటలకు పెంచిన పింఛన్లను ఎన్టీఆర్ భరోసా పేరుతో లబ్ధిదారులకు అందించనున్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలలో భాగంగా పెరిగిన పింఛన్ 4,000 రూపాయలతో పాటు ఏప్రిల్, మే, జూన్ నెలలకు సంబంధించి అదనంగా మరో 3 వేలుతో కలిపి మొత్తంగా 7వేల రూపాయలు లబ్ధిదారులకు ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి నేరుగా అందించనున్నారు. అనంతరం మాచర్ల పట్టణంలోని పలు వార్డులలో లబ్ధిదారులకు పెంచిన సామాజిక పింఛను అందజేయనున్నారు . నియోజకవర్గ పరిధిలోని గ్రామాలలో, పట్టణాలలో ఆయా సచివాలయ ఉద్యోగులతో కలిసి తెలుగుదేశం పార్టీ క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్చార్జ్ లు మండల పార్టీ అధ్యక్షులు పార్టీ నాయకులు, కార్యకర్తలు పెరిగిన పింఛన్ ను లబ్ధిదారులకు అందజేసే కార్యక్రమంలో పాల్గొనాలని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి సూచించారు.

# ఎమ్మెల్యే గా గెలుపొందిన జూలకంటి బ్రహ్మారెడ్డి ని కలసి శుభాకాంక్షలు తెలియజేసిన దళిత బహుజన ఫ్రంట్

జనసముద్రంన్యూస్, జూన్ 30, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, వెల్దుర్తి మండలం. కనీవినీ ఎరుగని రికార్డ్ స్థాయిలో, మాచర్ల నియోజకవర్గం నూతన ఎమ్మెల్యే గా ఎన్నికైన గౌరవనీయులు జూలకంటి బ్రహ్మారెడ్డి ని ఆదివారం వెల్దుర్తి లోని క్యాంపు కార్యాలయములో "దళిత బహుజన ఫ్రంట్" పల్నాడు జిల్లా జనరల్ సెక్రెటరీ వడ్డె మధుసూదనరావు, మరియు టీం సభ్యులు గౌరవంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా మధుసూదన రావు మాట్లాడుతూ... గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో ఏపీ కి రాజధాని నిర్మాణము లేక, రాష్ట్రంలోని చదువుకున్న నిరుద్యోగులకు, ఉద్యోగాలు లేక అందరూ రోడ్డున పడ్డారని, పొట్ట చేత పట్టుకుని ఇతర రాష్ట్రాలకు తక్కువ జీతాలకు వలసలకు వెళ్లడం జరిగిందని, సరైన పనులు లేక అన్ని రంగాల ప్రజలు చాలా ఇబ్బందులు పడ్డారని, సంక్షేమ పథకాలతో ప్రజలను బిక్షగాలుగా చేశారని, దళితులపైనే,ఎస్సీ ఎస్టీ కేసులను పెట్టి, దళితులను టార్గెట్గా చేసి హత్యలు, దాడులు, దౌర్జన్యాలుచేస్తూ మాస్క్ అడిగిన దళిత డాక్టర్ సుధాకర్ ను చంపడం దగ్గర నుండి కార్ దళిత డ్రైవర్ సుబ్రమణ్యం ను చంపి డోర్ డెలివరి చేసిన ఎంఎల్సీ వరకు అకృత్యాలు, "ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను," నవరత్నాలకు మళ్లించి, ఈ నిధులను' పప్పు, బెల్లాలు పంచినట్టు ' అన్ని వర్గాలకు పంచడం జరిగిందని, ఎస్సీ ఎస్టీలకు 27 పథకాలను రద్దుచేసి, రాష్ట్రంలో దళితులందరినీ మోసం చేశారని, చెత్తపై కూడా పన్ను వేసినటువంటి చెత్త ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని ఈ పాలనకు నిరసనగా దళిత బహుజనఫ్రంట్ జాతీయ నాయకులు మేళ్ళం భాగ్యా రావు, కాపునాడు మరియు దళిత ఐక్యవేదిక ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ ని ఓడిద్దాం .....అమరావతిని నిర్మిద్దాం " అనే నినాదంతో ప్రచారం చేయడం జరిగింది. అందులో భాగంగా నరసరావుపేట నియోజకవర్గం ఎంపీ గౌరవనీయులు లావు శ్రీకృష్ణదేవరాయలు



సహకారంతో, ఎంపీ కి మరియు గౌరవనీయులు మాచర్ల నియోజకవర్గం జూల కంటి బ్రహ్మారెడ్డి కి మద్దతుగా 2024 ఏప్రిల్ నెల 19వ తేదీ నుండి 2024 మే నెల10వ తేదీ వరకు నియోజకవర్గంలోని 5 మండలాల్లో గల 50 గ్రామాలలోని మాల, మాదిగ లను (ఎస్సీ)లను పల్నాడు జిల్లా దళిత బహుజన ఫ్రంట్ టీం తో విస్తృతంగా ప్రచారం చేసి, తిరిగి సుమారు 7,000 కరపత్రాలను పంచటం జరిగిందని, ఈ సందర్భంగా అన్నారు.ఈ కార్యక్రమంలో దళిత బహుజనఫ్రంట్ దుర్గి మండల అధ్యక్షురాలు చల్లా సంపూర్ణమ్మ , మాచర్ల మండలం నాయకులు నరమాల చంద్రయ్య ,కల్లు జయన్న , సైదయ్య ,కోటయ్య , కె. వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



## రిటైర్ మెంట్ సందర్భముగా మొక్కను బహుకరించిన ప్రజా హృదయం స్వచ్ఛంధ సేవా సంస్థ

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ జూన్ 30 మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని 9 పోర్షన్ గల్లీలో నివసిస్తున్న గుడెల్లి నాగయ్య టి ఈ టి . రిటైర్ సందర్భంగా నాగయ్య గారి బాల్య స్నేహితులు. అయినా అభిమానులు.ఆదివారం వారి నివాసంలో నాగయ్య దంపతులను సన్మానించి మెమోంటో బహుకరించారు.అనంతరం వన ప్రేమికుడు హరితమిత్ర అవార్డు గ్రహీత దైద వెంకన్న వారికి మొక్కను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....మానవులు చేసే తప్పిదాలకు మానవులే అంతరించి పోయే అవకాశం ఉంది కాబట్టి ఇదే మానవులు తిరిగి ప్రతి ఒక్కరు స్వతగా ముందుకు వచ్చి మొక్కలు నాటాలని వారు అన్నారు. ఈ ఎండాకాలంలో డిల్లి తరహాలో ఎండ దెబ్బకు ఎంతమంది చనిపోయారో మన అందరికీ తెలిసిందే. ఇలాంటి పరిస్థితులు రాబోయే భావితరాలకు రాకుండా ముందు జాగ్రత్తగా మనము వారి కోసం మొక్కలు నాటి వాటిని వృక్షాలుగా చేసే బాధ్యత మనదే అని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాగయ్య బాల్య స్నేహితులు. ప్రిన్సిపాల్ వీరాస్వామి. బండా ఆశయ్య. కుక్కల ఉప్పలయ్య కొమిరె ఉప్పలయ్య.జలగం వీరా స్వామి. దోసపాటి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



## కట్టేకోల తారా లక్ష్మణ్ ఆద్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో రూపాదేవి సంతాప సభ కార్యక్రమం

చొప్పదండి(జనసముద్రం న్యూస్):చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సతీమణి శ్రీమతి రూపాదేవి అకాల మరణం చెందడంతో చొప్పదండి మండల కాట్నపల్లి ఎంపీటీసీ కట్టేకోల తారా లక్ష్మణ్ ఆద్వర్యంలో పట్టణంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో రూపాదేవి సంతాప సభ కార్యక్రమం నిర్వహించారు. రూపాదేవి చిత్ర పటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం 100 మందికి అన్నదాన కార్యక్రమం ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ఉపాధ్యక్షుడు సంబోజీ సునీల్, టౌన్ వైస్ ప్రెసిడెంట్ నీట్టు వేణు, కౌన్సిలర్ దండకిష్ణ కొత్తపల్లి నవీన్ , మాచర్ల దేవేందర్, అంబెద్కర్ మండల, టౌన్ అధ్యక్షుడు కడారి గంగరాజు, పెదెల్లిశ్రీనివాస్, ప్రభాకర్, అనిల్, సతీష్, గుణ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## మౌలాలి డివిజన్ లోని ఆర్టీసీ కాలనీ ప్రధాన రహదారి వదిలేశారు.

మల్కాజ్గిరి జనసముద్రం న్యూస్ 30మౌలాలి డివిజన్ పరిధిలోని ఆర్టీసీ కాలనీ ప్రధాన రహదారి త్రవ్వి వదిలేసారని తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని కాలనీ అసోసియేషన్ సభ్యులు మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ని మర్యాదపూర్వకంగా కలిసి పనులు జరిగేలా సంబంధిత అధికారులతో మాట్లాడాలని కోరడం జరిగింది వెంటనే తను ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు పనులు స్టార్ట్ ప్రారంభించడం జరిగింది అని, అధికారులకు ఫోన్ చేసి వెంటనే పనులు స్టార్ట్ చేయాలని కోరడం జరిగింది, ఈ కార్యక్రమంలో జివన్వి సతీష్ కుమార్ డివిజన్ అధ్యక్షుడు పోతుల వినోద్ యాదవ్, ఆర్టీసీ కాలనీ ప్రెసిడెంట్ సాయి సుధాకర్, వినయ్ గౌడ్, యాదగిరి, నర్సింగరావు, రిజ్వాన్, షౌకత్, బిలాల్ బాయ్, నిజాముద్దీన్,(హనుమనగర్ మెంబర్స్), నారాయణ, వెంకటేశ్వర్లు, బపోశెట్టి రాజేష్, వెంకటేశ్వరరావు, రాజు, జగదీశ్వర్, నరసింహ, బాలమణి, హరీష్ కృష్ణ, సోమయ్య, చంద్రయ్య, నర్సింగ్, చంద్రశేఖర్, అలీ భాయ్, ప సలీం, పైసల్, ఆరిఫ్, అజీమ్, అజయ్, అరుణ్,సంతోష్ రాందాస్,చుంకు శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు

## క్రికెట్ లో ప్రపంచకప్ సాధించడం పట్ల హర్షం

## -మంత్రి పొన్నం ప్రభాకర్



జనసముద్రం న్యూస్ కోహెడ జూన్ 30 :(కోహెడ ప్రసాదరావు)టి-20 క్రికెట్ ప్రపంచ కప్ ఫైనల్లో భారత జట్టు ఘన విజయం పట్ల బీసీ సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హర్షం కనపరిచారు. ఆదివారం మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ,17 ఏళ్ల నిరీక్షణ తరువాత టీ -20 వరల్డ్ కప్ లో భారత్ విజయం పట్ల తనకు సంతోషాన్ని కలిగించిందని తెలిపారు. క్రికెట్ జట్టు గెలుపుతో భారత దేశ గౌరవం మరింత పెరిగిపోయిందని అన్నారు.ఈ సందర్భంగా కెప్టెన్ రోహిత్ బృందానికి అభినందనలు తెలిపారు. భారత్ టి - 20 ప్రపంచ కప్ గెలవడం పట్ల దేశ ప్రజలకు , క్రికెట్ అభిమానులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ విజయం రేపటి భవిష్యత్ క్రీడాకారులను మరింత ప్రోత్సహించడానికి ఉపయోగపడుతుందని ఆకాక్షించారు.



## స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్న గూడూరు నారాయణ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా జూన్.30, భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ భువనగిరిలోని శ్రీ స్వర్ణగిరి వేంకటేశ్వర స్వామి దేవాలయం నందు స్వామి వారి దివ్య దర్శనం చేసుకుని వేద పండితులు ఆశీర్వచనం తీసుకున్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గూడూరు నారాయణ రెడ్డి.





## మాజీ ఎంపీ రమేష్ రాథోడ్ అంత్యక్రియలు పూర్తి

జన్నారం మండల విలేఖరి, జన సముద్రం న్యూస్, జూన్ 29ఖానాపూర్ మాజీ ఎమ్మెల్యే, ఆదిలాబాద్ మాజీ ఎంపీ రమేష్ రాథోడ్ అంత్యక్రియలు పూర్తయ్యాయి. తీవ్ర అనారోగ్యంతో మాజీ ఎంపీ రమేష్ రాథోడ్ మృతి చెందిన విషయం తెలిసిందే. ఆదివారం ఉదయం ఉట్నూరు పట్టణంలోని రమేష్ రాథోడ్ స్వగృహానికి కేంద్రమంత్రి బండి సంజయ్, బిజెపి ఎంపీ ఈటెల రాజేందర్, ఆదిలాబాద్ ఎంపీ జి.నగేష్, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజా ప్రతినిధులు, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుండి నాయకులు, ప్రజలు తరలివచ్చి రమేష్ రాథోడ్ పార్థివ దేహానికి నివాళులర్పించారు. అనంతరం రమేష్ రాథోడ్ పార్థివ దేహాన్ని ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో ఉంచి ఉట్నూరు పట్టణంలోని ప్రధాన రహదారి మీదుగా మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న వ్యవసాయ క్షేత్రానికి తీసుకువెళ్లారు. అనంతరం అశ్రునయనాల మధ్య రమేష్ రాథోడ్ అంత్యక్రియలు జరిగాయి. జననేత రమేష్ రాథోడ్ ను కడసారి చూసి ప్రజలు కన్నీరు మున్నేరుగా విలపించారు.



## అనంతరంలో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

యాదాద్రి భువనగిరి జిల్లా జూన్.30,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ భువనగిరి మండలం అనంతరం గ్రామంలో అర్%ఆ%బి రోడ్డు నుండి బీరప్ప గుడికి సీసీ రోడ్డు నిర్మాణానికి (4.50లక్షలు) శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి,జెడ్పీటీసీ బీరు మల్లయ్య,మల్లికార్జున్,సత్తి రెడ్డి,ప్రజాప్రతినిధులు మరియు తదితరులు పాల్గొన్నారు



## ప్రాథమిక పాఠశాల యువజన భవనంకు శంకుస్థాపన చేసిన జెడ్పీ చైర్మన్ సందీప్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా జూన్.30,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ భూదాన్ పోచంపల్లి మండలం దేశముఖి గ్రామంలో జిల్లా పరిషత్ నిధుల నుండి మండల ప్రాథమిక పాఠశాల అదనపు తరగతికి 5 లక్షలు మరియు యువజన భవనంనకు 5 లక్షలు శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న గౌరవ జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటీ సందీప్ రెడ్డి,ఎంపిపి మాద్గుల ప్రభాకర్ రెడ్డి,జెడ్పీటీసీ కోట పుష్పలత మల్లారెడ్డి, ప్రజాప్రతినిధులు,మండల నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## పేరు రైతులది పైసలు రియల్ ఎస్టేట్ కి ఇదీ ఘనత వహించిన కేసీఆర్ పాలన



జనసముద్రం వనపర్తి జిల్లా న్యూస్ జూన్ 30.వనపర్తి జిల్లా సామాన్య పెద రైతులకు న్యాయం జరగడం లేదు అన్ని ఆవేదన వ్యక్తం చేశారు కే.మల్లేష్ ఈ సందర్భం ఆయన మాట్లాడుతూజరిగిన నేరం, ఘోరంపేద, మధ్య తరగతి రైతులకు దక్కాల్సినరూ.26 వేల కోట్లు సొమ్ములనురాళ్లు, రప్పలు, రియల్ ఎస్టేట్ వ్యాపారులకు కట్టబెట్టారుతెలంగాణ ప్రజలుతమ రక్తాన్ని చెమటగా మార్చి కట్టిన పన్నులను అత్త సొమ్ము అల్లుడు దానం చేసినట్టు దుర్వినియోగం చేశారుఇది ప్రక్షాళన జరగాలి.నిజమైన రైతుకు న్యాయం చేయాలి, అదే విధంగా బ్యాంక్ రైతు రుణాలకు క్రాప్ లోన్ కంటే బంగారు ఆభరణాలకు రుణం ఎక్కువ ఇస్తున్నారు, ఇలా చేయడం వల్ల చిన్నకారు రైతులు నష్టోతున్నారు, ప్రభుత్వం చిన్నకారు రైతులకు ఎక్కరకు 1 లక్ష రూపాయలు రైతు రుణాలు ఇచ్చి రైతులను ఆదుకోవాలి.ప్రజా ప్రభుత్వం సిద్ధం చేస్తోన్నరైతు భరోసా విధివిధానాలే ఈ ప్రక్షాళనకు నాంది.

## ఏలూరు కార్పొరేషన్ లో అధ్వానంగా పారిశుధ్యం



జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ప్రతినిధి జూన్ 30ఏలూరు నరంలోని ఒకటో డివిజన్ నల్లదిబ్బ ప్రాంతంలో పారిశుధ్యం అధ్వానంగా తయారయింది. సచివాలయానికి కూతవేటు దూరంలో జరుగుతున్న బహిరంగ మల విసర్జనను నిర్మూలించాలని గత ఐదు సంవత్సరాలుగా కార్పొరేషన్ అధికార యంత్రాంగానికి అనేకసార్లు విజ్ఞప్తులు చేసిన ప్రయోజనం కనిపించలేదు. గత ఐదు రోజుల నుంచి నగరంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు పారిశుధ్యం మరింత అధ్వానంగా తయారయింది. ఒకవైపు డయేరియా సోకకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని, పారిశుధ్యం మెరుగుపరచాలని కార్పొరేషన్ అధికారులకు జిల్లా కలెక్టర్ ఖచ్చితమైన ఆదేశాలు ఇచ్చారు. అయినప్పటికీ ఏలూరు నగరపాలక సంస్థ అధికారులు నిమ్మకు నీరు ఎత్తినట్లుగా వ్యవహరిస్తున్నారు. వర్షాలు కారణంగా నల్లదిబ్బ ప్రాంతంలో దోమలు స్వైర విహారం చేస్తున్నాయి. పగలు రాత్రి అనే తేడా లేకుండా ప్రజలపై దండ యాత్ర చేస్తూ రక్తాన్ని పీల్చేస్తున్నాయి. దోమల నియంతనుకు గాని, పారిశుధ్యం మెరుగుపరిచేందుకు గాని అధికారులు ఏ విధమైన చర్యలు తీసుకోవడం లేదు. ఇందుకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నట్లు తెలుస్తుంది. నల్లదిబ్బ ప్రాంతంలో పందులు స్వైర విహారం చేస్తున్నాయి. ఈ కారణంగా ప్రజల ఆరోగ్యం క్షమించే ప్రమాదం ఉంది. తక్షణం పందులను నిర్మూలించాలని, పారిశుధ్యం మెరుగుపరచాలని, బహిరంగ మల విసర్జన అరికట్టాలని నల్లదిబ్బ ప్రాంత ప్రజలు కార్పొరేషన్ అధికారులను డిమాండ్ చేస్తున్నారు.



## ఉద్యోగం సాధించిన మహిళకు సన్మానం

జన్నారం మండల విలేఖరి, జన సముద్రం న్యూస్, జూన్ 29వ్యవసాయ అధికారిగా ఉద్యోగం సాధించిన జన్నారం పట్టణానికి చెందిన స్పందనను డిప్యూటీ కలెక్టర్ చిత్ర పటేల్ సన్మానించారు. జన్నారం పట్టణానికి చెందిన హాజీపూర్ తాసిల్దార్ రాజలింగం కుమార్తె స్పందన ఇటీవల విడుదలైన అగ్రికల్చర్ ఆఫీసర్ ఫలితాలలో ఉద్యోగాన్ని సాధించారు. ఆదివారం ఆయన జన్నారం పట్టణానికి వచ్చి ఉద్యోగం సాధించిన స్పందనను అభినందించి సన్మానించారు. యువత పట్టుదలతో కృషి చేస్తే జీవిత లక్ష్యాన్ని సాధించవచ్చన్నారు.

# ఆర్యవైశ్యుల సన్మాన సభకు చింతలపూడి నియోజకవర్గం ఎమ్మెల్యే రోషన్ కుమార్

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ప్రతినిధి జూన్ 30 జంగారెడ్డిగూడెంలో ఆర్యవైశ్యుల సన్మాన సభకు విచ్చేసిన చింతలపూడి శాసనసభ్యులను ఆర్య వైశ్యులు సన్మానించారు తదుపరి ఎమ్మెల్యే మాట్లాడుతూ జులై ఒకటో తారీకు జరగనున్న పెన్షన్ కార్యక్రమాలపై ఆయన మాట్లాడుతూ సంక్షేమ పాలకుడు, సామాజిక పెన్షన్ విధానానికి ఆద్యుడు స్వర్గీయ ఎన్టీఆర్ పేరును పెన్షన్ల కార్యక్రమానికి పెట్టారని, ఎన్టీఆర్ భరోసా పేరుతో ఇకపై మీ ఇంటి వద్దకొచ్చి సామాజిక పెన్షన్ల పంపిణీ జులై ఒకటో తారీకు సోమవారం రాష్ట్రవ్యాప్తంగా పండుగ వాతావరణం లో జరుగుతుందని చింతలపూడి నియోజకవర్గ ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ అన్నారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చటమే తమ ప్రభుత్వ ప్రథమ కర్తవ్యం అని అందరి మద్దతుతో రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని, ప్రజలకు అండగా నిలుస్తూ, సంక్షేమం చూసే ప్రజా ప్రభుత్వం కొలువుదీరిందన్నారు. ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చడమే తక్షణ కర్తవ్యం అని ఎన్నికలకు ముందే మ్యానిఫెస్టోలో ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు చెప్పినట్లు పెన్షన్‌ను ఒకేసారి రూ. 1000 పెంచాం అని, ఇకపై రూ.4000 పెన్షన్ ఇస్తాం అన్నారు. దివ్యాంగులకు రూ.3000 పెంచి, ఇకపై రూ.6000 ఇస్తున్నందుకు సంతోషంగా ఉందన్నారు.28 వర్గాలకు చెందిన 65,18,496 మంది పెన్షన్ లబ్ధిదారులకు జూలై 1వ తేదీ నుంచే పెంచిన పెన్షన్లు ఇంటి వద్ద అందిస్తామన్నారు. కొత్త ప్రభుత్వం ముందు అనేక ఆర్థిక సమస్యలు ఉన్నాయి. ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం ఏర్పడిన తొలి రోజు నుంచే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మంచి చేసే నిర్ణయాలు తీసుకున్నారు. అంతేకాకుండా పెన్షన్ల పెంపు వల్ల ప్రభుత్వంపై నెలకు అదనంగా రూ.819 కోట్ల భారం



పడుతున్నప్పటికీ. ప్రజా శ్రేయస్సు కోసం ఈ నిర్ణయం వెంటనే అమల్లోకి తీసుకొచ్చారు. పెరిగిన పెన్షన్‌తో ఆర్థిక స్వావలంబన, భరోసా లభిస్తుందని ఆశిస్తున్నట్లు ప్రజా భద్రత మా బాధ్యత అని ప్రజలు సంతోషంగా, ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటున్నామన్నారు. ఎప్పుడూ మంచి చేయాలని చూసే ప్రజా ప్రభుత్వాన్ని, మన ముఖ్యమంత్రిని రాష్ట్ర ప్రజలందరూ దీవించాలని కూటమి ప్రభుత్వం లో మన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో పాటు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దేశ ప్రధాని మోడీ తో రాష్ట్ర అభివృద్ధి చెందుతుందని చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ అన్నారు..

# రాష్ట్రంలో దళిత వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం ప్రణాళికా బద్ధంగా చర్యలు తీసుకుంటోంది: ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి సుబ్రహ్మణ్యం. జూన్.30. ఎస్సీ, ఎస్టీ సెల్ ల ఆధ్వర్యంలో టిడిపి కార్యాలయంలో ఘనంగా జరిగిన..... పార్టీ విజయోత్సవ వేడుకలు ఎన్నికల్లో ఘనవిజయం సాధించిన....ఎమ్మెల్యే రామును గజమాలలతో సత్కరించిన ఎస్సీ సెల్ నాయకులు. మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు,నాయకులతో కలిసి పార్టీ విజయోత్సవ కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే రాము. ఎమ్మెల్యే వెనిగండ్ల రాము కామెంట్స్ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి అఖండ విజయం సాధించడంలో.... దళిత సోదర,సోదరీమణుల పాత్ర మరువలేనిది. గుడివాడలో నా విజయం కోసం దళిత సోదరులు చేసిన కృషిని ఎన్నటికీ మరువను. గుడివాడ నియోజకవర్గంలో రాజకీయంగా దళిత వర్గాలకు ప్రాధాన్యతను ఇస్తాను. దళిత వర్గాల అభ్యున్నతికి గతంలో ఉన్న పథకాలన్నీ తిరిగి అమలు చేస్తామని ఇప్పటికే సీఎం చంద్రబాబు ప్రకటించారు. గుడివాడ నియోజకవర్గ టిడిపి ఎస్సీ, ఎస్టి సెల్ ఆధ్వర్యంలో జరిగిన విజయోత్సవ వేడుకల్లో ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొడాలి రామరాజు, గుడివాడ మండల టిడిపి అధ్యక్షుడు వాసే మురళీ, టిడిపి సీనియర్ నాయకులు కంచర్ల సుధాకర్, వడ్డాది నాగరాజు, భవాని,కనకాంబరం, చాట్రగడ్డ రవి, కర్రే గిరి, గద్దం ప్రకాష్ దాస్, మద్దాలి ఇస్సాక్, రేమల్లి రజని, దాసు శ్యామ్, ముల్లా



కింగ్, వేసిపోగు సుందరయ్య, ఇమ్మనుయేలు,పిల్ల సాల్మన్ రాజు, సాలి నవీన్, కొదమల గంగాధర్, పులవర్తి డేవిడ్ బాబు టిడిపి ఎస్సీ ఎస్టీ సెల్ నాయకులు పాల్గొన్నారు.

# నకిలీ విలేఖరి అరెస్టు.

జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి సుబ్రహ్మణ్యం. జూన్.30గుడివాడ 2 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో అవనిగడ్డ డిపో ఆర్టీసీ డ్రైవర్ ని దుర్భాషలాడి, దాడిచేసిన కేసులో నకిలీ విలేఖరి అరెస్ట్. మోపిదేవి మండలం, ఉత్తర చిరువోలు గ్రామానికి చెందిన సిరివెళ్ళ రాకేష్ అనే అతను అవనిగడ్డ ఆర్టీసీ డిపో లో డ్రైవర్ గా పని చేస్తున్నట్లు ది.28.06.2024 వ తేదీన సాయంత్రం అవనిగడ్డ నుండి గుడివాడ వస్తుండగా సుమారు 6.25 గంటల సమయంలో బస్ గుడివాడ అతిది హొటల్ దగ్గరికి వచ్చేసరికి, తన బస్ ముందుకు వెళ్లకుండా గుడివాడ కి చెందిన పట్టపు శివ వెంకట నాగేంద్ర ఏ శివ అనే అతను తన కారుని రోడ్డుకి అడ్డం పెట్టినట్లు, కారు పోనివ్వమని ఆర్టీసీ డ్రైవర్ హారన్ కొట్టగా, కారు తీయకపోయే సరికి బస్ డ్రైవర్ మళ్ళీ హారన్ కొట్టగా, కారు డ్రైవర్ బాగా మద్యం సేవించి వుండి ఆర్టీసీ డ్రైవర్ ని దుర్భాషలాడి, చేతుల్తో దాడి చేసి విధులకు ఆటంక పరిచినట్లు, తదుపరి మళ్ళీ బస్ తో సహా బస్ స్టాండ్ కి వెళ్ళిన ఆర్టీసీ డ్రైవర్ ని ముందుగా అతిది హొటల్ దగ్గర దాడిచేసిన వ్యక్తి మరొక వ్యక్తి వ్యక్తితో కలసి దుర్భాషలాడి, దాడి చేసినట్లు, ఆర్టీసీ డ్రైవర్ పై దాడిచేసిన సమయంలో ఇద్దరు వ్యక్తులలో రెండో వ్యక్తి తాను విలేఖరి అని చెప్పినట్లుగా, ఆర్టీసీ డ్రైవర్ సిరివెళ్ళ రాకేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు గుడివాడ %××% టౌన్ పోలీసు స్టేషన్లో కేసు నమోదు అయిన తదుపరి, గుడివాడ %××% టౌన్ పోలీసు స్టేషన్ ఇన్స్పెక్టర్ మ్.నాగ దుర్గారావు గారి పర్యవేక్షణలో దర్యాప్తు చేపట్టిన సబ్ ఇన్స్పెక్టర్ పి.నాగరాజు. ఆర్టీసీ డ్రైవర్ ని బస్ ని దుర్భాషలాడి, దాడిచేసిన ఇద్దరు వ్యక్తులను బేతవోలు కు చెందిన పంచకర్ల శ్రీనివాస్ . వాసు, ముభారక్ సెంటర్ కి చెందిన పట్టపు శివ వెంకట నాగేంద్ర . శివ గా గుర్తిం చడమైన ది. విలేఖరి అని చెప్పిన పంచకర్ల శ్రీనివాస్ . వాసు ను క్షుణ్ణంగా విచారించగా అతనికి ఏవిధ మైన దినపత్రికలో గానీ, ఎలక్టానిక్ మీడియాలో ఐడీ కార్డు కానీ అక్రిడిటేషన్ లేకుండా విలేఖరి



అని చెప్పుకుని చెలామణి అవుతున్నట్లుగా నిర్ధారణ అయింది. సదరు పట్టపు శివ వెంకట నాగేంద్ర శివ ని ఈరోజు అనగా ది.30.06.2024 వ తేదీ ఉదయం. ఆర్టీసీ. డ్రైవర్ ని దుర్భాషలాడి, తన విధులకు ఆటంకపరిచి, దాడిచేసిన కేసులో అరెస్ట్ చేసి రిమాండ్ నిమిత్తం గౌరవనీయులైన జుడీషియల్ ఫస్ట్ క్లాసు మేజిస్ట్రేట్, గుడివాడ వారి కోర్టుకు పంపడమైనది. ఇదే కేసులో మరొక ముద్దాయి అయిన పట్టపు శివ వెంకట నాగేంద్ర .శివ పరారీలో వున్నాడు అతని గురించి పోలీస్ టీం పంపడం జరిగింది.

## వివాహ మహోత్సవానికి హాజరైన.. ఇంచార్జి ముక్కా రూపానంద రెడ్డి, విశ్వనాథ నాయుడు..



అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ జూన్ 30 జనసముద్రం న్యూస్అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలో రైల్వే కోడూరు మండలం, శెట్టిగుంట పంచాయతీ వాస్తవ్యులైన అన్నూరు భాష ఆహ్వానం మేరకు.. వారి కుమారుడు అమనుల్లా, నూరి చెస్మి ల నిక మహోత్సవానికి హాజరైన రైల్వే కోడూరు టిడిపి ఇంచార్జ్ ముక్కారూపానందరెడ్డి మరియు కస్తూరి విశ్వనాథ నాయుడు , తాటంశెట్టి నాగేంద్ర ఈ కార్యక్రమంలో సయ్యద్ అబ్దుల్ రహీం, సయ్యద్ జమీర్ అక్బర్ బాషా, సయ్యద్ హబీబుల్లా ముబారక్, సర్పంచ్ చంద్రశేఖర్, ఎక్స్ సర్పంచ్ భాస్కర్, ఎస్పీ భోపాల్, కోల సుబ్రహ్మణ్యం, ఎక్స్ ఎంపిటిసి బొడ్డు రమణ, సమ్మద్, అల్లా బహాష్, గుండయ్య నాయుడు,నాగినేని బాలసుబ్రమణ్యం, నాగినేని చంగల్ రాయుడు, జమీర్ అక్బర్ బాషా, బాలు రాయల్, పోలీ శీను, తదితరులుపాల్గొన్నారు.



## హమ్మయ్య.. ఎట్టకేలకు బోనులో చిక్కిన చిరుత..

### ఊపిరి పీల్చుకున్న కర్నూల్ ప్రజలు

కర్నూలు జిల్లా: కర్నూలు జిల్లా పచ్చర్లలో ఎట్టకేలకు చిరుత బోనులో చిక్కింది. కొన్ని రోజుల క్రితం మెహరున్నీసా అనే మహిళను చిరుత దారుణంగా హత్య చేసిన సంగతి తెలిసింది. అంతేకాకుండా మరో ఇద్దరిపైనా కూడా దాడి చేసింది. తాజాగా, చిరుత బోనులో చిక్కడంతో స్థానిక ప్రజలు ఊపిరి పీల్చుకుంటున్నారు. అయితే, బోన్ లో చిక్కిన చిరుత, మెహరూన్ పై దాడి చేసిన చిరుత ఒక్కటేనా లేదంటే ఇంకో చిరుత ఏమోనా ఉందా అనే కోణంలో అటవీ శాఖ అధికారులు విచారిస్తున్నారు.

## టీటీడీ చైర్మన్ గా "పూసపాటి అశోక గజపతిరాజు..? టీటీడీలో మునుపున్న సౌకర్యాలు అన్ని అందుబాటులోకి తెచ్చిన ఈవో..



అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ జూన్ 30 జనసముద్రం న్యూసతిరుమల న్యూస్:-టీటీడీ నూతన చైర్మన్ గా పూసపాటి అశోక గజపతి రాజుని నియమించడం..? ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో టిడిపి కూటమి అధికారంలోకి వచ్చిన నాటి నుండి టీటీడీ నూతన చైర్మన్ ఎవరు అన్నది అందరిలోనూ ఆసక్తిని రేకెత్తిస్తుంది. ఇక ప్రస్తుతం టీటీడీ నూతన చైర్మన్ గా పూసపాటి అశోక్ గజపతిరాజుకు అవకాశం ఇస్తున్నట్టుగా పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతుంది.టిటిడి చైర్మన్ పదవిని కేంద్ర మాజీ మంత్రి విజయనగరం పూసపాటి సంస్థానాధీశుడు అయిన అశోక్ గజపతి రాజుకు ఇస్తున్నట్టుగా ప్రచారం జరుగుతుంది.

## నేడే రాష్ట్రంలో పెన్షన్ల పండుగ. తెలుగు రైతు అధికార ప్రతినిధి నరవ రమాకాంత్ రెడ్డి



జనసముద్రం ప్రతినిధి, పెద్దకడబూరు : నేడు ఉదయం ఆరు గంటలకె మండల పరిధిలోని ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ప్రతి ఒక్క తెలుగుదేశం కుటుంబ సభ్యుడు, క్లస్టర్ ఇంచార్జ్, యూనిట్ ఇంచార్జ్ భూత్ ఇంచార్జ్ స్థానిక సచివాల సిబ్బందితో కలిసి పెన్షన్ పంపిణీ చేయాలని నరవ రమాకాంత్ రెడ్డి అన్నారు. అలాగే వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్న మాట ప్రకారము పెంచిన పెన్షన్ ఏప్రిల్ నుంచి అమలయ్యే విధంగా ప్రతి పెన్షన్దారునికి 7000 రు. వికలాంగులకు 6000 రు, మంచానికే పరిమితమైనటువంటి వారికి 15000 రు ప్రకారం పంచబోతున్నాం. ఇది చరిత్రలో సుధినంము గతంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి వేయి రూపాయలు పెంచుతాను అని చెప్పి నాలుగు విడుదల పెంచారు. కానీ మన నాయకుడు మాత్రం మాట ప్రకారం తక్షణమే పెంచారు ఇది నిబద్ధత, విశ్వసనీయత అంటే అన్నారు. ఈ కార్యక్రమంలో ఎలాంటి అవినీతికి గాని అక్రమాలు గానీ జరగకుండా చూడాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని అన్నారు. పెద్దకడబూరు మండలంలో 6575 మంది లబ్ధిదారులకు 4,47,32,000 రూపాయలను లబ్ధిదారులకు తమ ఇంటి వద్దనే పంచడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

జనసముద్రం



# సుస్వరాల డియర్ ఉమ



తెలుగమ్మాయిలు కథానాయికలుగా నటించడమే గగనమైపోతున్న ఈ రోజుల్లో.. ఓ తెలుగుమ్మాయి కథకురాలిగా, కథానాయికగా, నిర్మాతగా మూడు బాధ్యతలను నిర్వర్తించడం అంటే సాధారణమైన విషయం కాదు. అందుకే సుమయారెడ్డిని 'సూపర్' అంటున్నాయ్ ఫిల్మ్ వర్గాలు. 'డియర్ ఉమ' అనే సినిమాకు ఆమె కథని అందించడమే కాక, కథానాయికగా నటిస్తూ, సినిమాను నిర్మిస్తున్నది. పృధ్వీరాజ్ అంబర్ ఇందులో కథానాయకుడు. సాయిరాజేశ్ మహాదేవ్ దర్శకుడు. నేడు సుమయారెడ్డి పుట్టినరోజు. ఈ సందర్భంగా 'డియర్ ఉమ' స్పెషల్ పోస్టర్‌ని, పాటను విడుదల చేశారు. 'నీవెవరో..' అంటూ మెలోడీగా సాగిన ఈ పాట సినిమాకే హైలైట్‌గా నిలుస్తుందని మేకర్స్ తెలిపారు. ఫీల్‌గుడ్ లవ్‌స్టోరీగా తెరకెక్కుతోన్న ఈ చిత్రం పోస్ట్‌ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉంది. త్వరలో విడుదల తేదీని ప్రకటిస్తామని సుమయారెడ్డి తెలిపారు. రథన్ ఈ చిత్రానికి సంగీత దర్శకుడు.



# ఆ సీన్స్ నేనేనా చేసింది?

మనీషా కొయిరాలకు సోనాక్షి సిన్హా క్షమాపణ చెప్పింది. వీరిద్దరూ కలిసి 'హీరామండి' వెబ్‌సిరీస్‌లో నటించిన విషయం తెలిసిందే. సంజయ్‌లీలా భన్సాలీ దర్శకత్వంలో రూపొందిన ఈ వెబ్‌సిరీస్ ప్రస్తుతం విమర్శకుల ప్రశంసలందుకుంటున్నది. అసలు సోనాక్షికి క్షమాపణ చెప్పుకోవాల్సిన పరిస్థితి ఎందుకొచ్చింది? అనే విషయానికొస్తే.. ఇటీవల సోనాక్షి ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ 'చిన్నప్పట్నుంచీ నా అభిమాన నటి మనీషా కొయిరాల. తను అద్భుతమైన నటి. 'హీరామండి'లో ఆమెతో కలిసి నటించే అవకాశం వచ్చింది. నిజంగా అది అదృష్టంగా భావిస్తున్నా. రీసెంట్‌గా ఆ వెబ్‌సిరీస్ మొత్తం చూశాను. ఎందుకో మనీషాకు క్షమాపణ చెప్పాలనిపించింది. ఫోన్ చేసి చెప్పేశాను. కథానుగుణంగా కొన్ని సన్నివేశాల్లో ఆమెతో దురుసుగా ప్రవర్తించాను. సిరీస్ చూస్తుంటే, అసలు 'ఆ సీన్స్ ఎలా చేయగలిగానా!' అనిపించింది. అందుకే సారీ చెప్పా. షూటింగ్‌లో ఆమెతో గడిపిన క్షణాలు మరిచిపోలేను. మళ్లీ తనతో నటించే రోజుకోసం ఎదురుచూస్తున్నా. ముఖ్యంగా 'హీరామండి'లో ఇంత గొప్ప పాత్ర ఇచ్చినందుకు సంజయ్‌లీలా భన్సాలీకి థ్యాంక్స్' అని తెలిపింది సోనాక్షి. వేశ్యల జీవితాల నేపథ్యంలో రూపొందిన 'హీరామండి'లో సోనాక్షి ద్విపాత్రాభినయం చేసిన విషయం తెలిసిందే. పైగా ఆమె పోషించిన రెండు పాత్రలు నెగెటివ్ ఛాయలున్న పాత్రలు కావడం విశేషం.



# సరిహద్దులకు అతీతమైన కథ

గత ఏడాది చివర్లో 'చిన్నా'గా పలకరించి నటుడిగా ప్రశంసలందుకున్నారు హీరో సిద్ధార్థ్. ఆయన తాజా చిత్రానికి ఇప్పుడు రంగం సిద్ధమైంది. 'సిద్ధార్థ్ 40' వర్కింగ్ టైటిల్‌తో రూపొందుతోన్న ఈ చిత్రానికి శ్రీగణేశ్ దర్శకుడు. తెలుగు, తమిళ భాషల్లో అరుణ్ విశ్వ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ ప్రాజెక్ట్ గురించి సిద్ధార్థ్ మాట్లాడుతూ ' 'చిన్నా' సినిమా నటుడిగా నా బాధ్యతను పెంచింది. ఆ సినిమా తర్వాత చాలా కథలు విన్నాను. చివరకు శ్రీగణేశ్ చెప్పిన కథ బాగా నచ్చింది. ఇదొక యూనివర్సల్ కంటెంట్. అంకితభావం, పాషన్ ఉన్న నిర్మాత అరుణ్ విశ్వ. మంచి టీమ్ కుదిరింది. తప్పకుండా మంచి సినిమా ఇస్తాం' అన్నారు. ఈ కథకు పరిణతి గల నటుడే అవసరం కనుక సిద్ధార్థ్‌ని కలిశామని, అభిరుచి ఉన్న నిర్మాతతో కలిసి పనిచేస్తున్నందుకు సంతోషంగా ఉందని దర్శకుడు చెప్పారు. భాష, సరిహద్దులకు అతీతమైన కథ ఇది. అన్ని వయసులవారికీ నచ్చే అంశాలు ఇందులో ఉన్నాయి. ఈ కథకు సిద్ధార్థ్ ప్రధానబలం. శాంతి టాకీస్ పతాకంపై రూపొందనున్న ఈ చిత్రానికి సంబంధించిన మిగతా వివరాలు త్వరలో అనౌన్స్ చేస్తాం.' అని నిర్మాత అరుణ్‌విశ్వ తెలిపారు.



## ఆయన ఉచ్ఛ్వాసం కవనం

దిగ్గజ సినీ గీతరచయిత పద్మశ్రీ స్వర్గీయ సిరివెన్నెల సీతారామశాస్త్రికి నివాళిగా రూపొందిన కార్యక్రమం 'నా ఉచ్ఛ్వాసం కవనం'. శృతిలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ఓ ప్రముఖ టీవీ ఛానల్‌లో ప్రతి ఆదివారం ఉదయం 9.30 నిమిషాలకు ప్రసారం కానుంది. ఈ సందర్భంగా ప్రోగ్రాం కర్టన్‌రైజర్ ఈవెంట్‌ని హైదరాబాద్‌లో నిర్వహించారు. శృతిలయ ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ శ్రీరామ్ చెరువు మాట్లాడుతూ 'సిరివెన్నెలగారి దగ్గరకు ఎవరెళ్లినా ముందు తన పాట ఒకటి పాడి వినిపిస్తుండేవారు. ఓసారి మేం వెళ్లాం. మాకు కొన్ని పాటలు వినిపించారు. అవి హిట్ సాంగ్స్ కావు. కానీ సాహిత్యపరంగా ఎంతో విలువైన పాటలు. ఆ పాటలు, అవి రాయడానికి శాస్త్రిగారు చేసిన కృషి తెలుసుకున్న తర్వాత, ఆ విషయాలు అందరికీ తెలియజేయాలనే ఆలోచన కలిగింది. అలా మొదలైందే 'సిరివెన్నెల అంతరంగం' కార్యక్రమం. అప్పట్లో ఆ కార్యక్రమాన్ని మూడు ఎపిసోడ్స్‌గా చేద్దాం అనుకున్నాం. 13 ఎపిసోడ్స్ అయ్యింది. వాటికి బహుళ ప్రచారంలోకి తెద్దామనుకుంటే సిరివెన్నెలగారు ఆసక్తి చూపలేదు. ఆ తర్వాత కొన్ని రోజులకే ఆయన పరమపదించారు.

# అదే చివరి మాట

1994లో ఇండస్ట్రీలో అడుగుపెట్టి.. తనదైన నటనతో ఎన్నో నేషనల్ అవార్డులు, ఫిల్మ్‌ఫేర్ అవార్డులను గెలుచుకున్నారు మనోజ్ బాజ్‌పాయ్. హిందీతోపాటు తెలుగు, తమిళ భాషల్లో సినిమాలు చేసిన మనోజ్.. ఇటీవల మీడియాతో మాట్లాడుతూ తన జీవితంలో జరిగిన అత్యంత విషాద సంఘటనను పంచుకున్నారు. "ఆ రోజు నేను 'కిల్లర్ సూప్' వెబ్‌సిరీస్ సెట్స్‌లో ఉన్నాను. నా సోదరి ఫోన్ చేసి నాన్న జీవితం పూర్తయినట్టేనని చెప్పింది. డాక్టర్లు మాత్రం నాన్న ఇంకా ఈ ప్రపంచంలో ఉన్నారని చెప్పారు. నాన్నకూ, నాకు మధ్య మంచి అనుబంధం ఉండేది. అందుకే నాన్నకు ఫోన్ చేసి 'నాన్నా.. నొప్పి భరించింది చాలు.. అందరినీ వదిలేసి వెళ్లిపోయే సమయం వచ్చేసింది.. ప్లీజ్ వెళ్లిపో..' అని చెప్పా. నేనలా మాట్లాడిన తర్వాతి రోజు తెల్లవారుజామునే నాన్న మరణించారు. నాన్నతో నేను ఆ మాటలు చెప్పినప్పుడు వ్యాన్‌లో బాయ్ ఉన్నాడు. నా మాటలు విన్న బాయ్ విపరీతంగా ఏడ్చేశాడు. ఆ రోజులు చాలా కష్టంగా గడిచాయి. నా గొంతు విన్న తర్వాత మనసు తేలికపడటంతో నాన్న ఆనందంగా తుదిశ్వాస విడిచారు. ఆయన మరణించారనే వార్త విన్న తర్వాత నాకు కన్నీళ్లు ఆగలేదు. అదే నా జీవితంలో అత్యంత విషాద సంఘటన" అని చెప్పుకొచ్చారు మనోజ్ బాజ్‌పాయ్.



## రొమాంటిక్ సిల్క్‌శారీ

వాసుదేవ్‌రావు, రీవాచౌదరి, ప్రీతి గోస్వామి ప్రధానపాత్రధారులుగా నటిస్తున్న సినిమా 'సిల్క్ శారీ'. టి.నాగేందర్ దర్శకుడు. కమలేష్‌కుమార్, రాహుల్ అగర్వాల్, హరీశ్ చండక్ నిర్మాతలు. ఈ నెల 24న సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. నటులు మురళీమోహన్, శ్రీకాంత్, శివాజీరాజా, ఉత్తేజ్ అతిథులుగా హాజరై చిత్రయూనిట్‌కి శుభాకాంక్షలు అందించారు. ఇదొక సరికొత్త రొమాంటిక్ లవ్‌స్టోరీ అని, అన్ని వర్గాలకూ నచ్చే సినిమా అవుతుందని దర్శకుడు చెప్పారు. ఇంకా చిత్ర యూనిట్ సభ్యులందరూ మాట్లాడారు. ఓంకార్‌నాథ్ శ్రీశైలం, కోటేష్ మానవ ఇతర పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: సనక రాజశేఖర్, సంగీతం: వరికుప్పల యాదగిరి, నిర్మాణం: చాహత్ ప్రొడక్షన్స్.



# వరంగల్ అమ్మాయి.. హైదరాబాద్ అబ్బాయి

'సంతాన ప్రాప్తిరస్తు' పేరుతో ఓ చిత్రం తెరకెక్కుతున్నది. విక్రమ్, చాందినీ చౌదరి హీరోహీరోయిన్లు. సంజీవ్‌రెడ్డి దర్శకుడు. మధుర శ్రీధర్‌రెడ్డి, నిర్వి హరిప్రసాద్‌రెడ్డి నిర్మాతలు. ఈ చిత్రం షూటింగ్ శనివారం లాంఛనంగా ప్రారంభమైంది. ముహూర్తపు సన్నివేశానికి నిర్మాత అంబికాకృష్ణ కెమెరా స్విచాన్ చేయగా, వసుధ ఫౌండేషన్ ఛైర్మన్ మంతెన వెంకటరామరాజు క్లాప్ ఇచ్చారు. మధుర శ్రీధర్‌రెడ్డి తొలిషాట్‌కు గౌరవ దర్శకత్వం వహించారు. స్క్రిప్ట్‌ను నిర్మాతలిద్దరూ కలిసి దర్శకుడు సంజీవ్‌రెడ్డికి అందించారు. 'వరంగల్ అమ్మాయి, హైదరాబాద్ అబ్బాయి మధ్య జరిగే మ్యూజికల్ ఎంటర్‌టైనర్ ఇది.



కుటుంబప్రేక్షకులను థియేటర్లకు రప్పించే సినిమా అవుతుంది. ఎంటర్‌టైన్‌మెంట్‌గా సాగే ఈ కథలో ఓ కాంటెంపరరీ ఇష్యూ కూడా ఉంటుంది. పెళ్లయిన కొత్తలో భార్యాభర్తలు ఎదుర్కొనే ఓ సమస్యను వినోదాత్మకంగా చూపించనున్నాం' అని దర్శకుడు చెప్పారు. వచ్చే నెల 8 నుంచి రెగ్యులర్ షూటింగ్ ప్రారంభిస్తామని నిర్మాతలు తెలిపారు. వెన్నెలకిశోర్, అభినవ్ గోమటం, మురళీధర్‌గౌడ్, జీవన్‌కుమార్, తాగుబోతు రమేశ్, రచ్చరవి తదితరులు ఇతర పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: మహిరెడ్డి పండుగుల, మాటలు: కల్యాణ్ రాఘవ్, సంగీతం: సునీల్‌కశ్యప్.



# మలయాళంలోకి ఎంట్రీ ఇస్తున్న సునీల్..

'భ్రమయుగం' సినిమాతో ఈ ఏడాది మలయాళం ఇండస్ట్రీకి ఫస్ట్ బ్లాక్ బస్టర్ అందించారు మలయాళ అగ్రకథానాయకుడు మమ్ముట్టి. హార్రర్ నేపథ్యంలో వచ్చిన ఈ చిత్రం రూ.70 కోట్ల వరకు వసూళ్లను రాబట్టింది. అయితే ఈ సినిమా అనంతరం మమ్ముట్టి చేస్తున్న మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'టర్బో'. వైశాక్ దర్శకత్వంలో రానున్న ఈ చిత్రంను మమ్ముట్టి సొంత నిర్మాణ సంస్థ మమ్ముట్టి కంపెనీ నిర్మిస్తుంది. ఇందులో టర్బో జోస్ పాత్రలో ఆయన కనిపించనున్నారు. ఈ సినిమా మే 23న విడుదల కానుంది. ఇప్పటికే మూవీ నుంచి టీజర్‌తో పాటు ట్రైలర్‌లు విడుదల చేయగా.. మంచి రెస్పాన్స్ లభించింది. ఇక విడుదల తేదీ దగ్గర పడుతుండటంతో ప్రమోషన్స్‌లో బిజీగా ఉన్నారు మేకర్స్. ఇప్పటికే మూవీలో నటిస్తున్న కన్నడ నటుడు రాజ్ బీ శెట్టి ఫస్ట్ లుక్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఇక తాజాగా మూవీ నుంచి అప్‌డేట్‌ను పంచుకున్నారు.